రక్త వర్గాలు- రక్తదానం-ప్రాముఖ్యం

1. రక్తంలో ప్రతి జనకాలుండే స్థానం_____.
2. రక్తంలో ప్రతి రక్షకాలుండే స్థానం_____.
3. ప్రతి రక్షకం 'బి' గల వ్యక్తి రక్త వర్గం_____.
4. ప్రతి రక్షకం 'ఎ' గల వ్యక్తి రక్త వర్గం_____.
5. ప్రతి రక్షకాలు 'ఎ', 'బి'లు రెండూ లేని రక్త వర్గం _____.
6. ప్రతి జనకాలు 'ఎ' 'బి'లు రెండూ లేని రక్త వర్గం _____.
7. 'ఎబి' రక్త వర్గం గల వ్యక్తులను_____అంటారు.
8. '0' రక్త వర్గం గల వ్యక్తులను_____అంటారు.
9. ప్రతి రక్షకాలైన 'ఎ', 'బి'లను కలిగి ప్రతి జనకాలు లేని వ్యక్తి _____రక్త వర్గానికి చెందుతాడు.
10. _____నుంచి_____సంవత్సరాల మధ్యనున్న ఆరోగ్యవంతమైన వ్యక్తులు రక్తదానం చేయవచ్చు.
11. ఒక వ్యక్తి రక్తాన్ని వేరొక వ్యక్తికి, అతని సిరల ద్వారా ఎక్కించడాన్ని_____అంటారు.
12. రక్త వర్గాలను 1900లో _____శాస్త్రవేత్త కనుగొన్నారు.
13. రక్త కణాలు గుంపులుగా ఏర్పడటాన్ని _____ అంటారు.
14. ఎర్ర రక్త కణాలు, ప్లాస్మాలో ఉండే _____ , _____ మధ్య జరిగే చర్యవల్ల గుచ్చకరణ జరుగుతుంది.
15. ఒక వ్యక్తి రక్తాన్ని మరొక వ్యక్తికి_____ద్వారా ఎక్కిస్తారు.
16. ఒక వ్యక్తి_____నుంచి _____నెలలకోసారి రక్తదానం చేయవచ్చు.
17. రక్తాన్ని సేకరించిన తర్వాత _____ నెలలు నిల్వచేయవచ్చు.
18. _____, _____ , _____వ్యాధులున్న వారు రక్త దానం చేయకూడదు.
19. Rh కారకం ఉన్న వాళ్లని_____ అంటారు.
20. Rh కారకం లేని వాళ్లని_____అంటారు.
21. మన దేశంలో సుమారు _____శాతం Rh+.
22. వివిధ వర్గాల రక్త నమూనాలను కలిపితే _____ జరుగుతుంది.
23. అత్యవసర పరిస్థితుల్లో రక్త వర్గం తెలియనప్పుడు రక్త గ్రహీతకు_____వర్గాన్ని ఇవ్వవచ్చు.
24. 'ABO' రక్త వర్గం గల వ్యక్తులను విశ్వగ్రహీతలు అనడానికి కారణం_____.
25. 'O' రక్త వర్గం గల వ్యక్తులను విశ్వదాతలు అనడానికి కారణం _____.

జవాబులు

1. ఎర్ర రక్త కణాలు; 2. ప్లాస్మా; 3. 'ఎ'; 4. 'బి'; 5. 'ఎబి'; 6. 'ఓ'; 7. విశ్వ గ్రహీతలు; 8. విశ్వ దాతలు;

9. ‘ఓ’; 10. 16 నుంచి 60; 11. రక్తపు ప్రవేశనం; 12. కారల్ లాండ్ స్టీనర్; 13. గుచ్ఛకరణం; 14. ప్రతి జనకాలు, ప్రతి రక్షకాలు; 15. సిరలు;16. 3 నుంచి 4; 17. 3; 18. హెపటైటిస్, లుకేమియా, ఎయిడ్స్; 19. Rh+ (ధన); 20. Rh- (రుణ); 21. 93; 22. గుచ్ఛకరణం; 23. ‘ఓ’; 24. అన్ని రకాల రక్త వర్గాలని గ్రహిస్తారు; 25. అన్ని రక్త వర్గాల వారికి రక్తం ఇవ్వచ్చు.